# తల్లిపాలలో వ్యాధి నిరోధక శక్తి

**వరిగొండ 2 తల్లిపాల వారోత్సవాల అవగాహన సమావేశంలో సిడిపిఓ లక్ష్మీదేవి**




**తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం ఆగస్టు 4**

తల్లిపాలలో వ్యాధి నిరోధక శక్తి ఉండడంతోపుట్టిన పిల్లలు ఆరోగ్యవంతంగా ఉంటారని ఇందుకూరుపేట ఐసిడిఎస్ సిడిపిఓ కే లక్ష్మీదేవి పేర్కొన్నారు మంగళవారం మండలంలోని వరిగొండ 2 అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల అవగాహన సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా తల్లులకు గర్భవతులకుబాలింతలకుపలు సూచనలు చేశారు.బిడ్డలకు పుట్టగానే గంట తర్వాత ముర్రుపాలు అందించాలన్నారు. అవసరమైన పక్షంలో వైద్యుల సలహాతో డబ్బా పాలుత్రాగించవచ్చన్నారు. ముఖ్యంగా గర్భవతులు తల్లులు ఈ విషయమై అవగాహన కలిగి ఉండాలన్నారు. అంగన్వాడి కార్యకర్తలు తల్లిపాల ప్రాధాన్యతను గుర్తుచేస్తూ తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉండేలా చూడాలన్నారు.ఈ సమావేశంలో ఆ శాఖ సూపర్వైజర్ పి రంగమ్మ కార్యకర్త కే పుష్పలత తల్లులు బాలింతలు పాల్గొన్నారు.

# "తల్లిపాలేబిడ్డకు మొదటి వ్యాక్సిన్ "

## ఐసిడిఎస్ సూపర్వైజర్ రమణి



**తోటపల్లి గూడూరు స్వర్ణసాగరం ఆగస్టు 4**

తల్లిపాలే బిడ్డకు మొదటి వ్యాక్సిన్ అని ఐసిడిఎస్ సూపర్వైజర్ పి రమణి పేర్కొన్నారు. మంగళవారం కోడూరు సెక్టార్ పరిధిలోని సౌత్ఆములూరు అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగబిడ్డల తల్లులకు ప్రత్యేక సూచనలు చేశారు బిడ్డ పుట్టగానేగంట లోపలతల్లిముర్రుపాలతోవ్యాధి నిరోధక శక్తి ద్వారా పిల్లలు ఆరోగ్యకరంగా ఉంటారన్నారు. తల్లిపాలలో అనేక పోషక విలువలు ఉండడం కారణంగా బాల్యంలో అనారోగ్య సమస్యలు రాకుండా ఉంటాయన్నారు.అంగన్వాడి నిర్వహకులు ఈ విషయమై గర్భవతులకు తల్లులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యతను గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలుఆర్ అనిత షేక్ షకీల ఎం ప్రమీల టి నివేదిత తల్లులు పాల్గొన్నారు.

# తల్లిపాలు యొక్కప్రాముఖ్యత పై ర్యాలీ

## డాక్టర్ జి ఎస్ లక్ష్మి నరసమ్మ



**ఐరాల, స్వర్ణసాగరం ఆగస్టు 4**

ఐరాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మంగళవారం ఆశ డే మీటింగ్ సందర్భంగా వైద్యాధికార్లు డాక్టర్ జి ఎస్ లక్ష్మీనరసమ్మ, డాక్టర్ కె వి పూర్ణలత వైద్య సిబ్బందికి కే సి డి మరియు ఎన్సిటీ సర్వేలను త్వరితగతిన పూర్తి చేయాలని పిలుపునిచ్చారు,తల్లిపాల వారోత్సవాలు ఆగస్టు ఒకటో తేదీ నుంచి ఏడో తేదీ వరకు జరుగుతున్నందున ప్రతి అంగన్వాడీ కేంద్రాలలో మరియు గ్రామాలలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించాలని ఈ సందర్భంగా వైద్యాధికారి వైద్య సిబ్బందికి వివరించారు. ఆసుపత్రి ఆవరణలో తల్లిపాల వారోత్సవాలు ర్యాలీని నిర్వహించి తల్లిపాలు యొక్క ప్రాముఖ్యతను గూర్చి అందరికీ తెలపాలని తల్లిపాలు ప్రకృతి సిద్ధంగా వచ్చే టీ కానీ తల్లి నుంచి మొదటగా వచ్చే ముర్రుపాలను తప్పక పిల్లలకు పట్టించాలని ఈ సందర్భంగా వైద్యాధికారి తెలిపారు,ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు చిన్నమ్మ రిజ్వానా బేగం మేల్ హెల్త్ అసిస్టెంట్ మునిరత్నం ఎం.ఎల్.హెచ్.పిలు, ఏ ఎన్ ఎమ్‌లు, మరియు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు ఐరాల పరిధిలోని గుండ్లపల్లి సచివాలయంలో ఎఫ్ డి పి ప్రోగ్రాంలో భాగంగా వైద్యాధికా డాక్టర్ జి ఎస్ లక్ష్మీనరసమ్మ బీపీ షుగర్ థైరాయిడ్ గర్భవతులు మరియు బాలింతలు మరియు సామాన్య ప్రజలను వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు సరఫరా చేయడం జరిగింది ఈ సందర్భంగా ప్రజలకు సీజనల్ డిసీజెస్ డెంగు మలేరియా వంటి రోగాలను నివారించాలని కోవిడ్ రాకుండా నివారణ చర్య పాటించాలని వైద్యాధికారి డాక్టర్ జిఎస్ లక్ష్మి నరసమ్మ వివరించారు ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి ఏ సౌజన్య ఏఎన్ఎం డి విమల జి మనోజ్ కుమార్ మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# మా సమస్యలు పరిష్కరించండి సారూ

**ప్రభాకర్ కి మొరపెట్టుకున్న ఎస్టీ కాలనీవాసులు**




**స్వర్ణసాగరం పూతలపట్టు ఆగస్టు 4**

పూతలపట్టు మండలం తేనేపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్టీ కాలనీవాసుల సమస్యల పై పూతలపట్టు నియోజకవర్గం కో-ఆర్డినేటర్ పూతలపట్టు ప్రభాకర్ ఆధ్వర్యంలో కాలనీని సందర్శించి వాళ్ళ సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం తాగునీరు, డ్రైనేజీ, ఇంటి స్థలాలు లేనివారికి ఇంటి స్థలాలు, స్మశానం వాటిక వంటి మౌలిక సదుపాయాలు లేకపోవడం తో పాటు అర్హత ఉన్న వారికి పెన్షన్లు మంజూరు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో ముప్పు పై అవగాహన ర్యాలీ

**పాదలకూరు చేజర్ల మండలాలలో వ్యవసాయ యూనివర్సిటీ శాస్త్రవేత్తలసూచనలు**




**నెల్లూరు, స్వర్ణ సాగరం ఆగస్టు 4:**

వాతావరణ మార్పుల ప్రభావంతో ప్రపంచవ్యాప్తంగా వ్యవసాయ రంగం అనేక సవాళ్లను ఎదుర్కొంటున్న నేపథ్యంలో, రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకొని వాతావరణ అనుకూల వ్యవసాయ పద్ధతులను అవలంబించేలా అవగాహన కల్పించేందుకు ఆచార్య ఎన్.జి.రంగ వ్యవసాయ విశ్వ విద్యాలయ, కృషి విజ్ఞాన కేంద్రం నెల్లూరు హెడ్ డా. శివ జ్యోతి ఆధ్వర్యంలో పొదలకూరు మండలంలోని మరుపూరు, చిట్టెపల్లి గ్రామాలు మరియు చేజర్ల మండలంలోని ఏటూరు కంద్రిక, చిత్తలూరు గ్రామంలో ఎల్‌నినో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో డా. టి. గోపీకృష్ణ, అసోసియేట్ డీన్, ఎస్ఎంజీఆర్ వ్యవసాయ కళాశాల, శివ నాయక్, ఎ డి. ఎ. ప్రతాప్, ఏ.ఓ, ఆనంద్ ఉద్యాన అధికారి మరియు శేషారెడ్డి, డైరెక్టర్, ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ , ఏటూరు కంద్రిక ముఖ్య అతిథులుగా పాల్గొని రైతులు, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, ఎల్‌నినో అనేది పసిఫిక్ మహాసముద్రంలో సముద్ర ఉపరితల జలాల ఉష్ణోగ్రతలు అసాధారణంగా పెరగడం వల్ల ఏర్పడే వాతావరణ దృగ్విషయం అని వివరించారు. దీని ప్రభావంతో భారతదేశంలో నైరుతి రుతుపవనాలు బలహీన పడే అవకాశం ఉండటంతో పాటు వర్షపాతం తగ్గడం, అధిక ఉష్ణోగ్రతలు నమోదవడం, నీటి కొరత, భూగర్భ జలాల క్షీణత వంటి పరిస్థితులు ఏర్పడవచ్చని తెలిపారు. ఈ ప్రభావాలు వ్యవసాయ ఉత్పాదకతపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలనిసూచించారు. రైతులు వాతావరణ శాఖ విడుదల చేసే సూచనలను క్రమం తప్పకుండా పరిశీలించడం, కరువును తట్టుకునే మరియు స్వల్పకాలిక పంట రకాలను ఎంపిక చేసుకోవడం, నేల తేమ సంరక్షణ చర్యలు చేపట్టడం, వర్షపు నీటి సంరక్షణ, డ్రిప్ మరియు స్ప్రింక్లర్ వంటి సూక్ష్మ సాగునీటి పద్ధతులను వినియోగించడం, సమతుల్య ఎరువుల వినియోగం, సేంద్రియ పదార్థాల వినియోగాన్ని పెంచడం, పంటల వైవిధ్యీకరణ మరియు సమీకృత పంట నిర్వహణ పద్ధతులను అనుసరించడం ద్వారా ఎల్‌నినో ప్రభావాలను గణనీయంగా తగ్గించుకోవచ్చని నిపుణులు వివరించారు. అలాగే రైతులు కృషి విజ్ఞాన కేంద్రం మరియు వ్యవసాయ శాఖ అందించే వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలను పాటించడం ద్వారా పంట నష్టాలను తగ్గించుకోవడంతో పాటు ఆదాయాన్ని స్థిరంగా కొనసాగించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎంజీఆర్ వ్యవసాయ కళాశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని గ్రామాల్లో ఎల్‌నినో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎల్‌నినో ప్రభావాలు, నీటి సంరక్షణ, ప్రతి నీటి బొట్టును పొదుపుగా వినియోగించడం, వాతావరణ అనుకూల వ్యవసాయ పద్ధతులను పాటించడం వంటి సందేశాలతో కూడిన ప్లకార్డులు ప్రదర్శిస్తూ గ్రామ వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు నినాదాల ద్వారా గ్రామ ప్రజల్లో వాతావరణ మార్పుల పట్ల చైతన్యం కల్పించగా, గ్రామస్తులు విశేషంగా స్పందించారు. అనంతరం రైతులతో నిర్వహించిన ముఖాముఖి సమావేశంలో ఎల్‌నినో పరిస్థితుల్లో పంటల నిర్వహణ, ప్రత్యామ్నాయ పంటల ఎంపిక, నీటి నిర్వహణ, ప్రభుత్వ సూచనలు, పంటల బీమా మరియు వాతావరణ సేవల వినియోగంపై రైతుల సందేహాలను నిపుణులు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, మహిళా రైతులు, గ్రామీణ యువత, విద్యార్థులు, వ్యవసాయ శాఖ అధికారులు, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు మరియు ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మొరంపల్లి చిన్నారుల విద్యా కల సాకారం

**విద్యార్థుల సౌకర్యార్థం నూతన పాఠశాల ప్రారంభించిన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్**







**ఐరాల, స్వర్ణ సాగరం ఆగస్టు 4**

ఐరాల మండలం మొరంపల్లి బీసీ కాలనీలో విద్యార్థుల సౌకర్యార్థం ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి వరకు చదివే చిన్నారుల కోసం నూతన పాఠశాలను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీ మోహన్, పాఠశాలను పునః ప్రారంభించారు. మండలంలోని మొరంపల్లి బీసీ కాలనీలోని 21 మంది విద్యార్థులు గత 15 సంవత్సరాలుగా సుమారు రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న పక్క గ్రామానికి వెళ్లి విద్యాభ్యాసం కొనసాగిస్తూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను విద్యార్థుల తల్లిదండ్రులు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లి, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సహకారంతో యుద్ధప్రాతిపదికన పాఠశాల ఏర్పాటుకు చర్యలు చేపట్టించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ గ్రామంలో ఒక ప్రాథమిక పాఠశాల (ప్రైమరీ స్కూల్) అవసరం ఈ పాఠశాలకి కావలసిన అన్ని మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని తెలిపారు, ఎంఈఓ, డిఇఓ ఈ పాఠశాలను నిరంతర పర్యవేక్షణలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు విద్యా శాఖకు సంబంధించి ప్రభుత్వం ద్వారా చాలా స్పష్టంగా ఆదేశాలు (ఇన్‌స్ట్రక్షన్స్) ఇవ్వడం జరిగింది. టీచర్లను అసలు ఇబ్బంది (డిస్టర్బ్) చేయకూడదు. వాళ్లు విద్యా రంగంలోనే పూర్తిగా నిమగ్నం అవ్వాలని తెలిపారు. వాళ్లు ఎక్కడా వేరే చోటకు వెళ్లకూడదు, వేరే పని చేయకూడదు. వాళ్ల కోసం ఒక సులభమైన యాప్, ఐటీ సొల్యూషన్ కూడా అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు.నేను ఇక్కడ ఉన్న తల్లిదండ్రులను కూడా విజ్ఞప్తి చేస్తున్నాను మీరు కూడా మీ పిల్లల మీద కొద్దిగా నిఘా పెట్టాలని, ఈ రోజు మీ పిల్లలు ఏమి చేస్తున్నారు, మొబైల్ ఎంత ఉపయోగిస్తు న్నారు, ప్రతిరోజూ స్కూల్‌కి వస్తున్నారా లేదా, ప్రతిరోజూ దుస్తులు వేసుకుంటున్నారా లేదా, ప్రతి రోజూ స్నానం చేస్తున్నారా లేదా, పరిశుభ్రత ఎలా ఉంది, ఏమి తింటున్నారు, ఏమి తాగుతున్నారు అనేది తల్లితండ్రులు కూడా నిరంతరం చూడాలన్నారు. అలా మీరు మొదటి నుంచి ప్రారంభిస్తే, వాళ్లు భవిష్యత్తులో ఇంకా బాగా చేస్తారని, ఖచ్చితంగా ఈ రోజు ఈ స్కూల్ ఓపెన్ అయింది, దీని పూర్తి క్రెడిట్ ఎమ్మెల్యే చొరవ ద్వారానే అని జిల్లా కలె క్టర్ తెలిపారు. అనం తరం ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ మాట్లాడుతూ మొరంపల్లి బీసీ కాలనీకి చెందిన అనేక కుటుంబాలు జీవ నోపాధి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లి వ్యాపా రాలు చేస్తూ జీవిస్తున్నప్పటికీ, వారి పిల్లలు విద్య కోసం ప్రతి రోజూ దూర ప్రాంతాలకు వెళ్లాల్సి రావడం బాధాకరమన్నారు. ఇకపై గ్రామంలోనే పాఠశాల అందుబాటులోకి రావడంతో చిన్నారులు సౌకర్యవంతంగా విద్యను అభ్యసించే అవకాశం కలిగిందని, గ్రామ ప్రజల చిరకాల కోరిక నెరవేరడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఐరాల మండలం మండల అధ్యక్షుడు గంగారాపు హరిబాబునా జిల్లా విద్యాశాఖ అధికారి లక్ష్మీనారాయణ, ఎస్ఎస్ఏ ప్రాజెక్టు అధికారి వెంకటరమణ, ఎంఈఓలు రుషేంద్రబాబు, బానుప్రసాద్ రావు, తహసీల్దార్ రామకృష్ణ, ఎంపీడీవో చంద్రశేఖర్ రెడ్డి, మండల టీడీపీ నాయకులు గిరి నాయుడు, మొరంపల్లి పారిశ్రామిక వేత్త దిలీప్ కుమార్‌రెడ్డి విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# క్రీడలు, యోగాసనాల్లో మంగళ్ విద్యాలయం విద్యార్థుల ప్రతిభ

**- సౌత్ జోన్ స్టేట్ అథ్లెటిక్స్ మీట్‌కు 15 మంది ఎంపిక - జిల్లా యోగాసన పోటీల్లో మూడు బంగారు, ఒక వెండి పతకాలు**





**స్వర్ణసాగరం, పూతలపట్టు ఆగస్టు 4**

పూతలపట్టు మండలం పేటమిట్టలోని మంగళ్ విద్యాలయం (సీబీఎస్ఈ) విద్యార్థులు అథ్లెటిక్స్, యోగాసన పోటీల్లో విశేష ప్రతిభ కనబరిచి పాఠశాలకు మరోసారి కీర్తి ప్రతిష్ఠలు తీసుకొచ్చారు. చిత్తూరు జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సౌత్ జోన్ స్టేట్ అథ్లెటిక్స్ మీట్ ఎంపికల్లో మంగళ్ విద్యాలయం నుంచి 15 మంది విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరిలో అండర్-14 బాలికల విభాగంలో ఒకరు, అండర్-16 బాలికల విభాగంలో ముగ్గురు, అండర్--16 బాలుర విభాగంలో ఇద్దరు, అండర్-18 బాలికల విభాగంలో ఆరుగురు, అండర్-18 బాలుర విభాగంలో ఇద్దరు, అండర్-20 బాలుర విభాగంలో ఒకరు ఎంపికయ్యారు. వీరు ఆగస్టు 11 నుంచి 13 వరకు తిరుపతిలో జరిగే సౌత్ జోన్ స్టేట్ అథ్లెటిక్స్ మీట్లో పాల్గొననున్నారు. అదే విధంగా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ చిత్తూరు ఆధ్వర్యంలో నిర్వహించిన చిత్తూరు జిల్లా స్థాయి యోగాసన ఛాంపియన్‌షిప్ -2026లో మంగళ్ విద్యాలయం విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. ఎస్. మీధున సబ్ జూనియర్ ఛాంపియన్‌షిప్‌తో పాటు ఆర్టిస్టిక్ యోగాసన ఛాంపియన్‌షిప్‌లో రెండు బంగారు పతకాలు సాధించగా, కె. తనుశ్రీ సబ్ జూనియర్ విభాగంలో వెండి పతకం కైవసం చేసుకుంది. పాఠశాల యోగా శిక్షకురాలు వి. రేఖ సీనియర్--బి విభాగంలో బంగారు పతకం సాధించడం విశేషం. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ గల్లా రామచంద్ర నాయుడు మాట్లాడుతూ, "విద్యతో పాటు క్రీడలు, యోగాసనాల్లోనూ మా విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరచడం ఎంతో ఆనందంగా ఉంది. ఈ విజయాలు విద్యార్థుల కృషికి, ఉపాధ్యాయుల అంకితభావానికి నిదర్శనం. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ ఇదే స్ఫూర్తితో రాణించి పాఠశాలకు, జిల్లాకు మరింత పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నాను" అని అన్నారు. విద్యార్థులను తీర్చిదిద్దడంలో శారీరక విద్యా ఉపాధ్యాయులు, యోగా శిక్షకులు అందించిన శిక్షణను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విజేతలను అభినందిస్తూ రాష్ట్రస్థాయి పోటీల్లో విశేష విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# నూతన వాలీ బాల్ కోర్ట్స్ ప్రారంభోత్సవం-

**పీఈటి ముజీర్ సొంత నిధులు 18000 వితరణ**

**ఇందుకూరుపేట, స్వర్ణ సాగరం ఆగస్టు4**



మండలం, లోని నరసాపురం ఎం.వి. వి. ఆర్ ఉన్నత పాఠశాల లో మంగళవారం వ్యాయామ ఉపాధ్యాయులు షేక్ ముజీర్ తన సొంత డబ్బులు 18000 వెచ్చించి పాఠశాలలో నూతనంగా రెండు వాలీబాల్ కోర్ట్సను ఎంతో అందంగా తయారు చేశారు ఈరోజు ఈ వాలీబాల్ కోర్ట్స్ ను ప్రారంభించడానికి వాలీబాల్ అసోసియేషన్ సభ్యులు శ్రీనివాసులు రెడ్డి వారు కూడా రెండు నెట్స్ మరియు 5 వాలీ బాల్స్ ను నరసాపురం పాఠశాలకు అందించి ముజీర్ నిర్మించిన రెండు వాలీబాల్ కోర్ట్స్ ను ప్రారంభించారు ఈ సందర్భంగామాట్లాడుతూ గ్రామీణ క్రీడ అయినటువంటి వాలీబాల్ ను ఏ గ్రామంలో అయినా ప్రోత్సహించడానికి నేను ముందు ఉంటాను అని తెలియజేసినారు ఇంకా ఈ పాఠశాలకు ఏది అవసరమైన క్రీడలకు నా పూర్తి సహాయ సహకారం ఉంటుంది అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి నాగేశ్వరావుపాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు ముజీర్ నెల్లూరు జిల్లా వాలీబాల్ అసోసియేషన్ సభ్యులు అయినా విజయ్ మల్లికార్జున చందు మోహన్ కృష్ణ పాఠశాల చైర్మన్ శ్రీనివాసులు మరియు పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# హుజూర్‌నగర్ పోలీస్ స్టేషన్ ఎదుట మహిళా అడ్వకేట్ ధర్నా

**స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా ఆగస్టు 04**

తనను మోసం చేసిన భర్తపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన దివ్యాంగురాలైన అడ్వకేట్ మౌలాలి మంగళవారం హుజూర్ నగర్ పోలీస్ స్టేషన్ ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. బాధితురాలి కథనం ప్రకారం...సోషల్ మీడియా ద్వారా పరిచయమైన గుంటూరు జిల్లాకు చెందిన కరీముల్లాతో 2025 డిసెంబర్‌లో పెద్దల సమక్షంలో ఆమెకు వివాహమైంది. అనాథ, దివ్యాంగురాలైన మౌలాలి వద్దే ఉంటానని ఒప్పందం చేసుకున్న కరీముల్లా,రెండు నెలల తర్వాత ఇల్లు కొంటానని చెప్పి రూ.7.50 లక్షలు తీసుకుని వెళ్లిపోయాడు.దీనిపై బాధితురాలు పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు చేశారు.8 నెల




లుగా పోలీసులు చర్యలు తీసుకోకపోవడంతో,స్వయంగా భర్త ఆచూకీ కనుక్కొని పోలీసులకు సమాచారం అందించారు. ఇద్దరు కానిస్టేబుళ్లతో వెళ్లి అతడిని పోలీస్ స్టేషన్‌కు తీసుకురాగా, పోలీసులు చివరికి అతడిని వదిలేశారని బాధితురాలు ఆరోపించారు.ఈ క్రమంలో ఆమెకు మద్దతుగా బార్ అసోసియేషన్ ప్రతినిధులు కూడా పోలీస్ స్టేషన్ వద్ద నిరసనలో పాల్గొన్నారు. ఈ ఘటనపై ఎస్ఐ స్పందిస్తూ...సదరు మిస్సింగ్ కేసు ట్రాన్స్‌ఫర్ ప్రక్రియ తాను హుజూర్ నగర్ రాకముందే జరిగిందని స్పష్టం చేశారు. అయినప్పటికీ బాధితురాలి ఆవేదనను పరిగణనలోకి తీసుకుని షేక్ కరీముల్లాను స్టేషన్‌కు రప్పించినట్లు తెలిపారు.రాత్రి వేళల్లో నిందితులను స్టేషన్‌లో ఉంచడం నిబంధనలకు విరుద్ధం కావడంతో ఇరువర్గాల మధ్య మాట్లాడించామని చెప్పారు.బాధితురాలు మరోసారి రాతపూర్వకంగా పిటిషన్ ఇస్తే నిందితుడిపై చీటింగ్ కేసు నమోదు చేసి అరెస్టు చేస్తామని ఎస్ఐ వెల్లడించారు.

## శ్రీ సేవానాధమ్ ట్రస్ట్ కోఆర్డినేటర్ మహీధర్ రెడ్డి ఇంట విషాద ఛాయలు

**- ఘనంగా నివాళులర్పించిన ప్రముఖులు**



**మనుబోలు, స్వర్ణసాగరం :**

శ్రీ సేవానాధమ్ ట్రస్ట్ కోఆర్డినేటర్ పల్లంపర్తి మహీధర్‌రెడ్డి తండ్రి శ్రీనివాసులు రెడ్డి అనారోగ్యంతో కన్నుమూశారు. ఆయన మృతి పట్ల పలువురు ప్రముఖులు, రాజకీయ పార్టీల నాయకులు పార్టీలకతీతంగా సంతాపం తెలిపారు. శ్రీనివాసులురెడ్డి మృతి వార్త తెలిసిన వెంటనే శ్రీ సేవానాధమ్ ట్రస్ట్ ఫౌండర్ మాచిరెడ్డి శ్రీనాథరెడ్డి బెంగళూరు నుంచి హుటాహుటిన మనుబోలుకు తరలివచ్చారు. అనంతరం ఆయన శ్రీనివాసులురెడ్డి పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ దుఃఖ సమయంలో మహీధర్ రెడ్డి, నితిన్ రెడ్డిలతో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబానికి తమ వంతు ధైర్యం చేకూర్చారు. ఈ సంతాప కార్యక్రమం అంతిమ యాత్రలో గూడూరు రోటరీ క్లబ్ పబ్లిక్ ఇమేజ్ చైర్మన్ బొల్లు రాంప్రసాద్, బిపిఎల్ పెట్రోల్ బంక్ అధినేత శ్రీనివాసులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ట్రస్ట్ సభ్యులు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీనివాసులు రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## షాపింగ్ కాంప్లెక్స్ చిన్న వ్యాపారులకే తొలి ప్రాధాన్యత ఇవ్వాలి



**స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా ఆగస్టు /04**

హుజూర్‌నగర్ పట్టణ ప్రధాన రహదారిపై కోర్టు ఎదురుగా ఆర్‌డబి,నీటిపారుదల శాఖల ఆధ్వర్యంలో నిర్మిస్తున్న షాపింగ్ కాంప్లెక్స్‌లోని షాపుల కేటాయింపులో స్థానిక చేతివృత్తిదారులు, చిన్న వ్యాపారులకే తొలి ప్రాధాన్యత ఇవ్వాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు కొండ హరీష్ గౌడ్ డిమాండ్ చేశారు.గత 30-40 ఏళ్లుగా అక్కడ జీవనోపాధి పొందుతున్న తమకు న్యాయం చేయాలని బాధితులు కోరడంతో, పార్టీ ప్రతినిధులతో కలిసి ఆయన మున్సిపల్ కమిషనర్, చైర్మన్‌లకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కొండ హరీష్ గౌడ్ మాట్లాడుతూ దశాబ్దాలుగా ఆ ప్రాంతంలో వ్యాపారాలు చేసుకుంటున్న వారిని విస్మరించడం సరికాదన్నారు. పారదర్శక విధానంలో అర్హులైన స్థానికులకే షాపులు కేటాయించి జీవనోపాధికి భరోసా కల్పించాలని కోరారు. బాధితులకు అన్యాయం జరిగితే వారి తరఫున ప్రజాస్వామ్యబద్ధంగా పోరాడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పిడమర్తి చంద్రయ్య, గుండా గోపి, రాళ్లబండి రామారావు, మేళ్లచెరువు లక్ష్మణ్, పైడిమర్రి విజయ్, బలవంత్ సింగ్,పులి నరసింహా, వెంకట్ రెడ్డి,అరుణ్ నాయక్ మరియు బాధితులు పాల్గొన్నారు.

## కళామతల్లికి ఘన నివాళి అంబరాన్ని తాకిన కూచిపూడి కళాక్షేత్రం ప్రథమ వార్షికోత్సవ వేడుకలు.



**మనుబోలు, స్వర్ణసాగరం**

మనుబోలు మండలంలోని కోదండరామ పురంలో వెలసిన 'శ్రీ సిద్ధేంద్ర యోగి కూచి పూడి కళా క్షేత్రం' ప్రథమ వార్షికోత్సవ వేడు కలు అత్యంత వైభవంగా నిర్వహించారు. కూచిపూడి నాట్యా చారిణి పృథ్వీ పూర్ణిమ శ్రీ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో భాగంగా కేక్‌కట్ చేసి వేడుకను ఘనంగా జరుపుకు న్నారు. అనంతరం మిఠాయిలను అందరికీ పంచి తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా నాట్యాచారిణి పృథ్వీ పూర్ణిమశ్రీ మాట్లాడుతూ, మనుబోలు ప్రాంతంలో తమ కూచిపూడి కళాక్షేత్రానికి ప్రజల నుంచి అపూర్వమైన ఆదరణ లభించిందని, తక్కువ కాలంలోనే మంచి గుర్తింపు తెచ్చుకోవడం సంతోషకరమన్నారు. ఇటీవల తిరుమలలో జరిగిన ప్రతిష్టాత్మక కార్యక్రమంలో తమ విద్యార్థులు ప్రదర్శించిన కూచిపూడి నృత్యం భక్తులను, కళాభి మానులను ఎంతగానో ఆకట్టుకుందని, అందరి ప్రశంసలు పొందిందని ఆమె గుర్తుచేశారు. ఇదే ఉత్సాహం తో వచ్చే సెప్టెంబర్ నెలలో కేరళలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అనంత పద్మనాభ స్వామి దేవాల యం వద్ద కూడా తమ విద్యార్థులతో నృత్య ప్రదర్శన ఇవ్వనున్నట్లు ఆమె వెల్లడిం చారు. ఈ సందర్భంగా తనకు కూచిపూడి నాట్యంలో మెలకువలు నేర్పి, ఈ కళాక్షేత్రం ద్వారా మంచి గుర్తింపు వచ్చేలా మార్గదర్శనం చేసిన తన గురువు దేగల సాంబశివరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తమ కళాక్షేత్రాన్ని, విద్యార్థులను నిత్యం ఆదరిస్తూ ప్రోత్సహిస్తున్న ప్రతి ఒక్కరికీ ఆమె హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## రాయలచెరువు బాధితులను ఆదుకోండి



**స్వర్ణసాగరం కెవిబి పురం:**

కేవిబి పురం మండలంలోని ఓల్లూరు కు సంబంధించిన రాయలచెరువు 2025 నవంబర్ ఆరవ తేదీ తెగిపోవడంతో నీటి ఉధృతి వల్ల తీవ్రంగా నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలని పాత పాలెం రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 150 ఎకరాలు పంట పొలాలు పూర్తిస్థాయిలో వంద ఉధృతికి రూపు రేఖలు మారిపోవడంతో జీవన విధానం స్తంభించిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఏమాత్రం రైతులను కాలయాపన చేస్తున్నట్లు రైతులు తెలిపారు. సాయం కోసం కలెక్టర్ కార్యాలయం చుట్టూ, మండలంలోని కార్యాలయాల చుట్టూ తిరిగిన ఇంతవరకు న్యాయం జరగలేదని తెలిపారు. తిరుపతి పార్లమెంటు సభ్యులు గురుమూర్తిని సైతం కలిసి బాధను తెలిపినట్లు రైతులు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

## రోడ్డు ప్రమాదంలో వైసిపి నేతకు తీవ్ర గాయాలు





**స్వర్ణసాగరం కె వి బి పురం:**

ఆటో ఢీకొన్న ఘటనలో వైఎస్సార్ సీపీ నేత మాజీ సర్పంచ్ జయ శ్రీ భర్త అత్తిరాల సురేష్ తీవ్ర గాయాల పాలయ్యాడు. మండలంలోని అంజూరు గ్రామానికి చెందిన అత్తిరాల సురేష్, పులిపత్తి రవి ఇరువురు ద్విచక్ర వాహనంపై కేవిబి పురం వచ్చి తిరుగు ప్రయాణంలో సూరమాల దాటుకొని వెళుతున్న సమయంలో రోడ్డు మలుపు వద్ద కాలంగి గ్రామానికి చెందిన గిరి ఆటోలో ఎదురుగా వస్తూ ఢీకొట్టడంతో అత్తిరాల సురేష్‌కు చెయ్యి విరిగింది. అదేవిధంగా కాలు శరీరం మీద దెబ్బలు తగలడంతో తీవ్ర గాయాల పాలయ్యాడు. వెనక కూర్చుని ఉన్న పులిపత్తి రవి సైతం గాయాలతో బయటపడ్డాడు. గిరి మద్యం మత్తులో వేగంగా రావడం వల్ల ఈ ప్రమాదం జరిగిందని, సురేష్, రవి తెలిపారు. ద్విచక్ర వాహనంతో పాటు ఆటో గుద్దిన గుద్దుకు ఎగిరిపడి నామని తెలిపారు. దీంతో గ్రామస్తులు కుటుంబస్తులు గాయపడ్డ వారిని శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఓబయ్య తెలిపారు.

## ఎల్లమ్మ అమ్మవారి చల్లని చూపుతో పంటలు సమృద్ధిగా పండాలి

**హుజూర్ నగర్ పట్టణ మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్**



**స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా ఆగస్టు / 04**

హుజూర్ నగర్ పట్టణంలోని ఫైర్ స్టేషన్ సమీపంలో వేంచేసి ఉన్న శ్రీ ఎల్లమ్మ తల్లి దేవాలయంలో ఆషాఢ మాసం సందర్భంగా బోనాల ఉత్సవాన్ని మంగళవారం ఎంతో కోలాహలంగా, వైభవంగా నిర్వహించారు. స్థానిక ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి నైవేద్యంగా బోనాలను సమర్పించి, ప్రత్యేక పూజలు మరియు దర్శనాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకుని పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు.ఈ ఖరీఫ్ సీజన్లో సమృద్ధిగా వర్షాలు కురిసి, జలాశయాలు నిండి, పంటలు బాగా పండాలని ఎల్లమ్మ తల్లిని ప్రార్థించినట్లు తెలిపారు. పట్టణ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, అమ్మవారి చల్లని చూపు నిరంతరం ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ బోనాల జాతర ఉత్సవంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున రావు, 23వ వార్డు కౌన్సిలర్ అట్లూరి మంజుల హరిబాబు, మాజీ వార్డు కౌన్సిలర్ మరియు బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ జక్కుల వీరయ్య పాల్గొన్నారు.వీరితో పాటు గుడి పూజారి గురు ప్రసాద్, లక్ష్మణ్, జగ్గుల, నరేష్, వెంకన్న, వీరబాబు, నాగమ్మ, పంతులమ్మ, నాగేంద్రమ్మ మరియు భారీ సంఖ్యలో భక్తులు,ప్రజలు పాల్గొన్నారు.



## శ్రీ జ్వాలాముఖి అమ్మవారి మహాకుంభాభిషేకానికి

**ఎమ్మెల్యేకు ఆహ్వానం పలికినగ్రామ నాయకులు దేవస్థానం ప్రతినిధులు**



**తోటపల్లి గూడూరు స్వర్ణసాగరం ఆగస్టు 4**

మండలంలోని శ్రీజ్వాలాముఖి అమ్మవారి దేవస్థానంలో ఈనెల 15,16,17 తేదీలలో జరుగు మహాకుంభాభిషేకం మహోత్సవ వేడుకలకు సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డిని ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రికను వరిగొండ నాయకులు కోడూరు శ్రీనివాసుల రెడ్డి దేవస్థానం కార్య నిర్వహణ అధికారి తాతా శ్రీనివాసరావు మరియు ప్రధాన అర్చకులు గ్రామ నాయకులు అందజేశారు. ఎమ్మెల్యే సోమిరెడ్డి ఆహ్వాన పత్రికను అందుకున్నారు.

## శ్రీ పోలేరమ్మ అమ్మవారికి వైభవంగా ఆషాఢ మూడో మంగళవారం పూజా కార్యక్రమాలు



**మనుబోలు, స్వర్ణసాగరం :**

మనుబోలు కోదండరాపురం దేవాంగుల వీధిలో వెలసి ఉన్న శక్తి స్వరూపిణి శ్రీ పోలేరమ్మ అమ్మవారి ఉత్సవాలు ఆషాఢ మాస మూడో మంగళవారం సందర్భంగా అత్యంత భక్తిశ్రద్ధలతో, నేత్రపర్వంగా జరిగాయి. ఈ పవిత్ర సందర్భాన్ని పురస్కరించుకుని అమ్మవారికి ఉదయాన్నే ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అర్చకులు అమ్మవారికి పంచామృతాలు, పసుపు-కుంకుమలు మరియు సుగంధ ద్రవ్యాలతో ఘనంగా అభిషేకం నిర్వ హించారు. ఆలయ అర్చకులు శ్రీనివాసులు అమ్మవారిని అత్యంత మనోహరంగా తీర్చిదిద్దారు. అమ్మవారికి భక్తులను విశేషంగా ఆకట్టుకునేలా విభిన్న రకాల బిస్కెట్లతో ప్రత్యేక అలంకరణ చేశారు. ఈ వినూత్న అలంకరణను తిలకించడానికి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. భక్తులైన మహిళలు అమ్మవారి దేవస్థానం వద్ద ప్రత్యేకంగా అంబలి, పొంగళ్లను వండి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. స్థానిక మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో సామూహిక కుంకుమార్చ నలో ఉత్సాహంగా పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకుని, అమ్మవారి కృపకు పాత్రులై తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ వేడుకలకు గంధళ్ళ కృష్ణయ్య, అన్నపూర్ణమ్మ దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించి, పూజా కార్యక్రమాలను విజయవంతం చేయడంలో తమ వంతు సహకారం అందించారు. భక్తుల కోలాహలం, అమ్మవారి నామస్మరణతో కోదండరా పురం దేవాంగుల వీధి ప్రాంగణమంతా ఆధ్యాత్మిక శోభతో వెల్లివిరిసింది.

## ముర్రుపాలే శిశువుకు ప్రథమ టీకా



**స్వర్ణ సాగరం బుచ్చినాయుడు కండ్రిగ**

ప్రతి సంవత్సరం ఆగస్టు ఒకటో తారీకు నుండి ఏడో తారీఖు వరకు జరిగేటటువంటి ప్రపంచ తల్లి పాలు వారోత్సవ సందర్భముగా మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మురళీధర్ రెడ్డి డాక్టర్ ఉదయ్ కుమార్ మరియు ఆరోగ్య అధికారి డిఎన్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే గంటలోపు వచ్చేటటువంటి చిక్కటి ద్రవమైన ముర్రుపాలును ఖచ్చితంగా శిశువుకు తాగిపించాలి ..ఇందులో అనేక రకములైన పోషక విలువలతో కూడిన వ్యాధి నిరోధక శక్తి కలిగిన దివ్య ఔషధము. ప్రతి బిడ్డకు కేవలం తల్లిపాలు మాత్రమే ఆరు నెలల వరకు తాపించాలి. ఎటువంటి ద్రవములు ఇవ్వవలసిన అవసరము లేదన్నారు.. ఆరు నెలల తరువాత తల్లిపాలతో పాటు అనుబంధ పోషకాహారము అందించాలి.. రెండు సంవత్సరముల వరకు తల్లిపాలు కొనసాగించవచ్చు ఈ తల్లిపాలు ఇవ్వడం వలన తల్లి బిడ్డల మధ్య అనుబంధం ఏర్పడటమే కాక శిశువుకు ఎలాంటి అనారోగ్య పరిస్థితులకు గురికాకుండా వ్యాధి నిరోధక శక్తి అధికముగా ఉండి, రక్తహీనత లేకుండా పోషక విలువలతో కూడినటువంటి ఆహారము లభిస్తుందన్నారు.తల్లి పాలు కల్తీ లేని పాలు అప్పటికప్పుడు తయారు చేయవలసిన అవసరం లేనటువంటి ఆహార ము, వాతులు విరేచనాలు కాకుండా బిడ్డకి అనారోగ్యం రాకుండా ఉండే చక్కటి ఔషధము. పాలిచ్చే తల్లులకు రొమ్ము క్యాన్సరు రాకుండా నిరోధిస్తుంది అలాగే పాలు ఇచ్చేంతవరకు మళ్లీ గర్భం రాకుండా నిరోధిస్తుంది. ఈ విషయాలన్నింటినీ గర్భవతులకు,బాలింతలకు వారి కుటుంబ సభ్యులకు గ్రామ గ్రామాలలోనూ అందరికీ తెలియజేసి తల్లిపాల ప్రాముఖ్యత ను పెంచి ప్రతి ఒక్క తల్లి, బిడ్డకు ముర్రుపాలు అందించేటట్టు మరియు తల్లిపాలు మాత్రమే కేవలం ఆరు నెలల వరకు ఇచ్చేటట్లు చూడవలసిన బాధ్యత మన కార్యకర్తలు అందరి పైన ఉన్నదని దీనిని విస్తృతంగా గ్రామాలలో అవగాహన కల్పించాలని ర్యాలీ మరియు ప్రతిజ్ఞ కూడా చేయించడం జరిగినది.

## నేషనల్ CSR అవార్డు అందుకున్న ఎస్.ఈ.ఐ.ఎల్. ఎనర్జీ

**ఆరోగ్య సేవల్లో విశిష్ట సేవలకు జాతీయ స్థాయిలో గుర్తింపు**




**ముత్తుకూరు, స్వర్ణసాగరం**

గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలను విస్తరించడంలో విశేష కృషి చేసిన ఎస్.ఈ.ఐ.ఎల్. ఎనర్జీ ఇండియా లిమిటెడ్‌కు ప్రతిష్టాత్మక 'నేషనల్ CSR & ESG అవార్డు-2026' (సిల్వర్) లభించింది. ఆరోగ్య సేవల విభాగంలో సంస్థ అమలు చేస్తున్న 'ఇంటిగ్రేటెడ్ కమ్యూనిటీ హెల్త్‌కేర్ ఎకోసిస్టమ్' కార్యక్రమానికి గుర్తింపుగా ఈ అవార్డును CSR Times సంస్థ ప్రదానం చేసింది. న్యూఢిల్లీలో జరిగిన 13వ నేషనల్ CSR & ESG సమ్మిట్ సంద ర్భంగా ఈ అవార్డును అందజేశారు. సంస్థ తరపున CSR హెడ్ ఆల్బర్ట్ డేవిడ్ పీటర్, సీనియర్ మేనేజర్ ఎస్. కామేశ్వరరావు అవార్డును స్వీకరించారు. ఈ సందర్భంగా సంస్థ సీఈఓ జన్మే జయ మహాపాత్ర మాట్లాడుతూ, ఆరోగ్య సేవల విభాగంలో జాతీయ స్థాయి గుర్తింపు రావడం గర్వకారణమన్నారు. విద్యుత్ ఉత్పత్తితో పాటు సమాజ ఆరోగ్యం, సంక్షేమం పట్ల కూడా తమ సంస్థ బాధ్యతగా వ్యవహరిస్తోందని తెలిపారు. గ్రామీణ ప్రజలకు నాణ్యమైన, అందు బాటులో ఉండే వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నా మని, భవిష్యత్తులో మరింత విస్తృతంగా సేవలను

# రావులపాడులో జోరుగా అక్రమ ఇసుక రవాణా





**పెళ్లకూరు స్వర్ణసాగరం ఆగస్టు 4**

ఎలాంటి అనుమతులు లేకుండా స్వర్ణముఖి నది నుండి అక్రమంగా ఇసుక తరలింపు జోరుగా చేస్తున్న ఇక్కడ అధికారులు పట్టించుకోకపోవడంపై స్థానికులు తీవ్రంగా విమర్శలు చేస్తున్నారు. పెళ్లకూరు మండలంలోని రావులపాడు, పెన్నేపల్లి, పుల్లూరు తదితర ప్రాంతలోని స్వర్ణముఖి నదిలోని ఇసుక జోరుగా అక్రమంగా రవాణా జరుగుతుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక, గ్రావెల్ గాని తరలించిన వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లా అధికారులు మీడియా ముఖంగా అక్రమ ఇసుక రవాణా పై కన్నెర్ర చేసిన మండలంలోని ఇసుకాసురులు పట్ట పగలే జోరుగా అక్రమ ఇసుక రవణాకు పాల్పడుతున్నారు. ఇందులో భాగంగా రావులపాడు స్వర్ణముఖి నది నందు అక్రమంగా ఇసుకను తరలించి ట్రాక్టర్ ట్రిప్‌కు ఒక రేట్ నిర్ణయించి సొమ్ము చేసుకుంటున్నారు. దీంతో ఇసుకాసురల దెబ్బకి స్వర్ణముఖి విలవిలా లాడుతూ ఉంది. పట్ట పగలే ఇసుక లోడ్ ఎత్తుకొని రైట్ రైట్ అంటూ ఒకదాని వెంట మరొక ట్రాక్టర్ పదుల సంఖ్యలో గ్రామాల్లో నుండి ఇతర ప్రాంతాలకు పయనిస్తున్నాయి. ట్రిప్ ఇసుకను అధిక మొత్తంలో రేట్ పెట్టి ఇసుకాసురులు సొమ్ము చేసుకుంటున్నారు. అదేవిధంగా ఆయా గ్రామాల్లోని రైతులు పలుమార్లు అక్రమ ఇసుక రవాణా పై అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని ఆరోపణలు ఉన్నాయి. అధిక మొత్తంలో ఇసుకను తరలిస్తే భూగర్భ జలాలు ఎండిపోయి రాబోయే రోజుల్లో రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని పలువురు రైతులు బోరున విలపిస్తున్నారు. అధికారులకు మామూళ్లు ముట్టజెప్పి యదేచ్చుగా ఇసుకను తరలించడంపై జిల్లా యంత్రాంగం దృష్టి సారించక పోతే ప్రభుత్వ ఆదేశాలును కూడ జిల్లా అధికారుల సైతం బేఖాతర్ చేసినట్లు అవుతుందని చర్చ సాగుతుంది. ఇసుకకు డిమాండ్‌కు పెరిగినప్పుడు మాత్రమే ఆయా గ్రామాల్లో ట్రాక్టర్ పెట్టి ప్రభుత్వ నియమ నిబంధనలు తుంగలో తొక్కి మండల స్థాయి అధికారులకు సవాళ్లుగా మారుతున్నారు. విచ్చలవిడిగా ఇసుక తవ్వేయడంతో చుట్టుపక్కల భూగర్భ జలాలు తగ్గిపోతున్నాయి. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లోని బోర్లలో నీటిమట్టం తగ్గిందని, ఇదే పరిస్థితి కొనసాగితే రాబోయే రోజుల్లో వ్యవసాయం తీవ్ర సంక్షోభంలో పడే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇసుక లోడ్‌తో ట్రాక్టర్లు గ్రామాల మీదుగా వెళ్తుండడంతో రోడ్లు పాడవుతున్నాయి. ఇసుక అక్రమ రవాణాపై చర్యలు తీసుకోవాల్సిన రెవెన్యూ, గనులు, పోలీసు శాఖలు పరస్పరం బాధ్యతలు తప్పించుకుంటున్నాయనే విమర్శలు ఉన్నాయి. అప్పుడప్పుడు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ప్రకటించినా, వాస్తవానికి అక్రమ రవాణా మాత్రం తగ్గడం లేదని స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు పెళ్లకూరు మండలంలో జరుగుతున్న అక్రమ ఇసుక రవాణా పై తక్షణమే చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు.

## పాఠశాల వంటశాలలో పాకశాస్త్రంలో గిరిజన విద్యార్థుల

**గిరిజన పాఠశాలలో వంట అసిస్టెంట్లు, క్లీనింగ్ పోస్టులు నియమించాలి - ఆం.ప్ర గిరిజన సంఘం డిమాండ్**

**రేణిగుంట స్వర్ణ సాగరం ఆగస్టు 04**

రేణిగుంట మండలంలోని విమానాశ్రయం వద్ద ఉన్న ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ రెసిడెన్సి పాఠశాల నందు ఖాళీగా ఉన్న వంట మాస్టర్ పోస్టుబిఒక్కరు, వంట మాస్టర్ అసిస్టెంట్ పోస్టులుబిముగ్గురు, క్లీనింగ్ వర్క్ మహిళా పోస్టులుబి ఇద్దరిని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం నియమించాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండేటి హరినాథ్ డిమాండ్ చేశారు. మంగళవారం నాడు మధ్యాహ్నం 1 గంటకు సామాజిక శంఖారావం సర్వేలో భాగంగా ఆంధ్రప్రదేశ్ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ్రెడ్డి హరినాథ్, అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు కె. ఈశ్వరమ్మ పర్యటించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సుమారు 350 మంది విద్యార్థులు ఉంటే స్నానం, బాత్రూం, టాయిలెట్స్ కలిపి మొత్తం 30 మాత్రమే కొత్త బిల్డింగ్ లో ఉన్నాయని అది కూడా అపరిశుభ్రతబి దుర్వాసన కలిగి ఉన్నాయని గిరిజన పిల్లలకు అంటు రోగాలు గజ్జి, తామర వంటి వ్యాధులు వ్యాప్తి చెందుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బాత్రూం క్లీనింగ్ రోజులో







మూడు పూటలా శుభ్రత చేయాలని ఖాళీగా ఉన్న మహిళల పోస్టులు ఇద్దరిని నియమించాలని డిమాండ్ చేశారు. గతంలో ఐదు మంది వంటశాలలో పనిచేసే ఉద్యోగులు ఉంటే ఇప్పుడు ఆ ఒకే ఒక్కడు వంట మాస్టర్ ఆయనకు విద్యార్థులే కూరగాయలు తరిగే నుండి నీళ్లు, మజ్జిగ, కోడిగుడ్లు, బస్తాలు మోసే వరకు సహాయకులు మూడు పూట్ల శ్రమదానంబి కార్యకర్తలుగా వంటశాలలో పనిచేసే దృశ్యాలు గిరిజన సంఘం, ఐద్వా నేతలు కంటపడింది. వెంటనే తమ ఫోన్ కెమెరా ద్వారా ఈ దృశ్యాలను చిత్రీకరించారు. తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు జులై 29న ఇదే రేణిగుంట గిరిజన సంక్షేమ రెసిడెన్సి పాఠశాలల నందు అకస్మాత్తుగా పర్యటించినప్పటికీ ఈ దృశ్యాలు ఆయనకు కనపడలేదు అంటే ఆశ్చర్యం కలిగిస్తున్నది. వంట మాస్టర్‌కు సహాయకులుగా ఖాళీగా ఉన్న మూడు అసిస్టెంట్ పోస్టులు తక్షణమే భర్తీ చేయాలని, టాయిలెట్స్ క్లీనింగ్, వంటశాల భోజనశాల క్లీనింగ్ చేసే ఉద్యోగం పోస్టు భర్తీ చేయడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి జిల్లా కలెక్టర్ తక్షణమే తీసుకువెళ్లాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంఘం, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ద్వారా పత్రికా ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు.

## ఆశా వర్కర్లను మెడికల్ ఉద్యోగులుగా గుర్తించండి ఆశ వర్కర్స్ యూనియన్

**రేణిగుంట స్వర్ణ సాగరం ఆగస్టు 04**

ఆశా వర్కర్లను మెడికల్ ఉద్యోగులుగా గుర్తించాలి – ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి – ఖాళీలు భర్తీ చేయాలని, ఆశా కార్యకర్తలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలకు. జీఓ లను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి అన్న ప్రధానమైన డిమాండ్ల పరిష్కారం కోసం ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఆశ డే సందర్భంగా జిల్లాలోని అన్ని పి హెచ్ సి ల లో వెళ్లి చర్చించడం జరిగింది ఈనెల 18వ తేదీన ఆశా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాలు ప్రతి ఒక్క ఆశా కార్మికురాలు పాల్గొనాలని ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు హేమావతి జిల్లా కార్యదర్శి ఏ చాముండేశ్వరి లు తెలియజేశారు. ఏఐటీయూసీ కి అనుబంధంగా ఉన్న ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో అన్ని ప్రాంతాలలో ఈరోజు జరిగే ఆశా డే సందర్భంగా ఆశా వర్కర్స్ ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించడం వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని ఈ సందర్భంగా తిరుపతి పుత్తూరు కాళహస్తి సత్యవేడు రైల్వే కోడూరు సూళ్లూరుపేట వెంకటగిరి చంద్రగిరి నియోజకవర్గాలలో ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులతో పాటు ఏఐటియుసి నాయకత్వం కూడా పాల్గొన్నదని ఆశా కార్మికులకు అండగా ఏఐటీయూసీ ఉన్నదని వారు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశాలు వేతనాలు పెంచాలని గత పది సంవత్సరాల కాలంగా పెద్ద ఎత్తున పోరాటాలు సాగిస్తున్న అధికారులు అధికారంలో ఉన్న ప్రభుత్వాలు హామీలు ఇస్తున్నాయి తప్ప అమలు చేయడం లేదని ఇచ్చిన హామీలను సైతం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన అంశాలను సైతం జీవోల రూపంలో ఇచ్చి అమలు పరచడం లేదని వారు అన్నారు. ఆశాలకిస్తున్న పదివేల రూపాయల వేతనం వారు తిరుపతి మెటర్నిటీ హాస్పిటల్ కి వెళ్లి రావడానికి సరిపోతుందని పిహెచ్సి లకు గ్రామాలలో తిరిగి సర్వేలు నిర్వహించటానికి ట్రాన్స్ పోర్ట్ లకే అయిపోతుందని మరి కుటుంబానికి ఏ రకంగా అండగా ఉంటామని ఆశాలు వాపోతున్నారని వారు అన్నారు. ఆశలు చేయవలసిన పనులే కాకుండా అదనపు పనులు కూడా ఆశా వర్కర్ల దగ్గర చేయిస్తున్నారని రాత్రి షిఫ్టుల్లో డ్యూటీలు చేయాలని టెస్టులు చేయాలని సర్వేలు చేయాలని గళ్ళ పరీక్షలు ఎత్తుకొని రావాలని బి పీలు చూడాలని టెంపరేచర్ చూడాలని రకరకాల పనులతో ఆశలను ఇబ్బంది పెడుతున్నారని డి ఎం హెచ్ ఓ నిర్వహించిన గ్రీవెన్స్ నందు అన్ని యూనియన్ల వాళ్ళు తెలియజేయగా డీఎంహెచ్వో అన్ని పీహెచ్సీలకు ఆశ కార్యకర్తలు చేయవలసిన పనులను మాత్రమే చేయించాలని అదనపు పనులు వారి దగ్గర చేయించరాదు అని సర్కులర్ కూడా పంపడం జరిగిందని ఆ విషయాన్ని అన్ని పీహెచ్సీ డ్యూటీ డాక్టర్లు సూపర్డెంట్లు ఘమనంలో ఉంచుకోవాలని ఆశాలపై అదనపు పనులు చేయించరాదని ఇది సరైనది కాదని పనులు చెప్పే అధికారులు జీతాలు పెంచమని ఎందుకు చెప్పటం లేదు అని వారు అన్నారు. రానున్న కాలంలో ఆశా కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఏఐటీయూసీ అనుబంధంగా గల ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలను నిర్వహిస్తామని అందులో భాగంగా ఈనెల 18వ తేదీన తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నా కార్యక్రమంలో ఆశా కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని మన సమస్యల పరిష్కారం అయ్యేదాకా మన జీతాలు పెరిగేదాకా మన హక్కులు సాధించబడేదాకా మనల్ని ప్రభుత్వ ఉద్యోగులుగా మెడికల్ ఉద్యోగులుగా గుర్తించేదాకా పెద్ద ఎత్తున పోరాటాలకు ఆశా కార్మికులు నడుం బిగించాలి అని వారు అన్నారు. ఆశాలు పెద్ద ఎత్తున కదలి రావాలి అని అన్ని పీ హెచ్ సిలలో జరిగిన ఆశా డే సందర్భంగా ఆశలకు విజ్ఞప్తి చేశారని ప్రధానంగా ఆశ డిమాండ్స్ ఈ క్రింది విధంగా ఉన్నాయి అని వారు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఆశా కార్యకర్తలకు ఇచ్చిన హామీలకు చిత్తశుద్ధితో జీవోలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రాలు ఇవ్వడం జరిగింది ఆశా వర్కర్స్ కు గౌరవ వేతనం రూ. 26, వేలు లకు పెంచాలని ఆశాలకు సంబంధం లేని ఆన్ లైన్ పనులు చేయించరాదు .పని పనిభారాన్ని తగ్గించాలి, ప్రభుత్వ శెలవులు, మెడికల్ లీవ్, వేతనంతో కూడిన మెటర్నటీ



లీవ్ అమలు చెయ్యాలి. దానికి వెంటనే జీవోను విడుదల చేయాలని రిటైర్మెంట్ బెని ఫిట్స్ 5 లక్షలు ఇవ్వాలి. 62 సంవత్సరాల రిటైర్మెంట్ ఆశాల కు కూడా వర్తింపచెయ్యాలి. కో విడ్ కాలంలో (2020 మార్చి నుండి) మరణించిన ఆశాలకు 10 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి. – కుటుంబంలో అర్హులైన వారిని ఆశాలుగా తీసుకో వాలి–10 లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి. ఎన్ హెచ్ ఎం నిబంధనల ప్రకారం 1000–1200ల జనాభాకు ఒక ఆశా వర్కర్లు నియమించాలి. ఖాళీలలో వెంటనే భర్తీ చేయాలి – ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఆశాలందరికీ వర్తిం పచెయ్యాలని –4జి సిమ్ సపోర్ట్ చేసే నాణ్యమైన సెల్ ఫోన్స్ ఇవ్వాలి గౌరవ వేతనం ఒకేసారి ఇవ్వాలి రాత్రి షిఫ్ట్ లు ఆశాలకు వేయరాదు పై డిమాండ్ల సాధన కోసం 18వ తేదీన తిరుపతి కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నా కార్యక్రమం లో పెద్ద ఎత్తున ఆశా కార్మికులు పాల్గొనాలి అని వారు అన్నా రు. ఈ కార్యక్రమంలో ఆశ యూనియన్ నాయకులతో రత్న మ్మ ధనమ్మ మారెమ్మ కాంతమ్మ వాణి వల్లెమ్మ కుమారి యశోద అన్నపూర్ణ రాజేశ్వరి అనురాధ శశిరేఖ ఏఐటియుసి నాయకులు శివ, చంద్రబాబు, మల్లికార్జున్, కత్తి రవి, పీహెచ్ శివకుమార్, మహేష్, గోపి గంగాధరం, పద్మనాభరెడ్డి, రాము, సుభాష్, విజయన్, అన్నాదురై, మురళి, జయ చంద్ర, ఏపీ బాల వెంకటేష్, సురేష్, నాగరాజమ్మ, సరోజ, రత్న, ధనమ్మ, వెంకటరమణమ్మ, మారెమ్మ, ప్రేమ పాల్గొన్నారు.

## ఇంటింటికీ టీడీపీ ప్రచారం



**స్వర్ణసాగరం ఏర్పేడు, ఆగస్టు 4:**

శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఏర్పేడు మండలంలో టీడీపీ ఆధ్వర్యంలో ఇంటింటికీ ప్రచార కార్యక్రమం తొమ్మిదో రోజు కొనసాగింది. అంజిమేడు, సీతారామపేట, ఏర్పేడు గ్రామాల్లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిశారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమానికి మండల టీడీపీ అధ్యక్షుడు పేరం నాగరాజ నాయుడు నేతృత్వం వహించారు. మండల బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బొడుగు మునిరాజ యాదవ్, పార్లమెంట్ మహిళా కార్యదర్శి కృష్ణవేణి, సింగిల్ విండో చైర్మన్ మహేష్ రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు శివశంకర్ రెడ్డి, సూరి నాయుడు, ధనంజయ నాయుడు, మోహన్ నాయుడు, కేశినేని సుబ్రమణ్యం, గుణ యాదవ్, దేవేందర్ నాయుడు, రాచేటి సుబ్రహ్మణ్యం, కే.కే. రమణ, మునయ్య, బాలాజీ రెడ్డి, బాలకుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యామ్నాయ పంటలపై రైతులు మొగ్గు చూపండి




**స్వర్ణ సాగరం కె వి బి పురం:**

రైతులు రబీ సీజన్లో ప్రత్యామ్నాయ పంటలపై మొగ్గు చూపాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు. సోమవారం మండలంలో క్షేత్రస్థాయిలో రైతులతో కలిసి పంట పొలాలను పరిశీలించారు. రాయలసీమ జోన్ పరిధిలో ఐదు జిల్లాల్లో మే, జూన్, జూలై నెలల్లో సాధారణ వర్షపాతం కూడా నమోదు కాలేదని, భూగర్భ జలాలు అడుగంటిపోయి నీటి ఎద్దడి నెలకొనినందున, పిలక దశలో ఉన్న పంటల కన్నా కోత దశలో ఉన్న పంటలకు నీటి తడులు అందించి పంట దిగుబడిని కాపాడుకోవాలని తెలిపారు. రాబోయే ఆగస్టు, సెప్టెంబర్ నెలలో కూడా ఆశించిన స్థాయిలో వర్షాభావం లేనందున రైతులు ప్రత్యామ్నాయ పంటలైన కంది, జొన్న వంటి పంటలను సాగు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా ఖరీఫ్ సీజన్ యందు పంట సాగుచేసిన ప్రతి రైతు తప్పనిసరిగా ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద రైతులు కామన్ సర్వీస్ సెంటర్ నందు వరి పంటకు ఎకరాకు 160 రూపాయలు చెల్లించి బీమా చేయించుకోవాలని తెలిపారు. గ్రామ యూనిట్ కింద ఇన్సూరెన్స్ ఎంపిక చేయడం జరుగుతుంది కాబట్టి రైతులు ఇన్సూరెన్స్ లబ్ధి పొందే అవకాశం ఉందని సూచించారు ఈ స్కీంకు ఆగస్టు 15 వరకు గడువు ఉందని తెలిపారు. సీనియర్‌శాస్త్రవేత్తకరీముల్లా,మురళికృష్ణ,ప్రతిమ,హేమలత,సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

## విద్యార్థులకు నిత్యావసర వస్తువుల పంపిణీ



**స్వర్ణసాగరం ఏర్పేడు:**

ఏర్పేడు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సాంఘిక సంక్షేమ వసతి గృహాన్ని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి మాతృమూర్తి బొజ్జల బృందమ్మ సందర్శించారు. ఈ సందర్భంగా హాస్టల్‌లో విద్యార్థులకు అందిస్తున్న ఆహార నాణ్యత, వంటగది, పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారికి అందుతున్న సౌకర్యాలు, సంక్షేమ వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల సంక్షేమం కోసం బొజ్జల బృందమ్మ నైట్ డ్రెస్సులు, బూట్లు, టవళ్లు, బెడ్‌షీట్లను పంపిణీ చేశారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు, మండల టీడీపీ అధ్యక్షుడు అక్షింతల కృష్ణ యాదవ్, తెలుగు యువత నాయకుడు రాజ్‌కుమార్, నాయకులు, కార్యకర్తలు, పాఠశాల, హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

## గుడిపాలలో పట్టా పాస్ పుస్తకాలు పంపిణీ

### ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్

**చిత్తూరు, స్వర్ణసాగరం. ఆగస్టు 4**




చిత్తూరు జిల్లా గుడిపాల మండలం శ్రీరంగంపల్లి గ్రామంలో చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ ఆధ్వర్యంలో మండలంలోని రైతులకు పట్టా పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర కూటమి ప్రభుత్వం ఎన్నడూ లేని విధంగా ప్రజల కు సమక్షేమ పథకాలు అందిస్తూ అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందన్నారు ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రజలకు అన్ని విధాల పథకా లు అందుతున్నాయని అన్నారు. కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం నాయుడు రైతులు పాల్గొన్నారు

## తల్లిపాలతో శిశువుకు అమృతధార, తల్లికి ఆరోగ్యం




**స్వర్ణసాగరం శ్రీకాళహస్తి రూరల్**

శ్రీకాళహస్తి రూరల్ మండలం, ఈశ్వరయ్య గిరిజన కాలనీలోని మద్దిలేడు అంగన్‌వాడీ కేంద్రంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకుని స్త్రీ శిశు సంక్షేమ శాఖ, ప్రగతి స్వచ్ఛంద సంస్థ సంయుక్తంగా ఒక అవగాహన సదస్సును నిర్వహించాయి. ఈ సదస్సులో తల్లిపాల ప్రాముఖ్యతను, దాని వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ సూపర్వైజర్లు ప్రియాంక, హరిత మాట్లాడుతూ, తల్లిపాలు శిశువుకు లభించే మొట్టమొదటి టీకా అని, ఇది అనేక వ్యాధుల నుండి శిశువును రక్షిస్తుందని తెలిపారు. శిశువు జన్మించిన మొదటి అరగంటలోపు తల్లి శిశువుకు పాలు ఇవ్వడం, ప్రతి రోజు 8 నుండి 10 సార్లు పాలు ఇవ్వడం బిడ్డ ఆరోగ్యానికి శ్రేయస్కరమని వారు నొక్కి చెప్పారు. ఆరు నెలల వరకు బిడ్డకు తల్లిపాలు మాత్రమే ఇవ్వడం ప్రతి తల్లి, కుటుంబ సభ్యుల బాధ్యత అని, తల్లిపాలతో శిశు మరణాలను గణనీయంగా తగ్గించవచ్చని వారు వివరించారు. ప్రభుత్వం అందించే పౌష్టికాహారం తప్పక తీసుకోవాలని, దానితో పాటు సమీకృత ఆహారం, ఆకుకూరలు, కాయగూరలు, పండ్లు, గుడ్లు క్రమం తప్పక తీసుకోవాలని వారు సూచించారు.

## చిట్టమూరు మండల బిజెపి పదాధికారుల సమావేశం




**స్వర్ణసాగరం చిట్టమూరు**

మండల పార్టీ అధ్యక్షులు నరేష్ రెడ్డి అధ్యక్షతన మంగళవారం కొత్తగుంట గ్రామంలో పదాధికారులసమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నెల్లూరు జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు శ్రీపారెడ్డి వంశీధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యక్రమం బూత్ స్థాయిలో పార్టీ బలోపేతం చేయడం, శక్తికేంద్ర లో కమిటీలు వేయడం, ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో భాగంగా అధికారులతో పాటు పార్టీ కార్యకర్తలు పాల్గొని ఓటర్ల జాబితా సవరణలో కీలక పాత్ర పోషించాలని ప్రతినెల విధిగా మండల సమావేశాలు నిర్వహించడం ప్రతి సోమవారం పార్టీ నాయకులు ప్రజలకు అందుబాటులో ఉండి గ్రీవెన్స్ డే కార్యక్రమంలో పాల్గొనాలని, తెలియజేయడం జరిగిందని అన్నారు అలాగే రాబోవు రోజుల్లో మన ఊరు మన జెండా కార్యక్రమాన్ని విజయవంతం చేసి ప్రతి కార్యకర్త తమ గ్రామంలో పార్టీ జెండా ఎగురవేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ లీగల్ సెల్ కో కన్వీనర్ అశోక్, మండల సీనియర్ నాయకులు శరత్ చంద్రారెడ్డి,ప్రధాన కార్యదర్శి అంజూరు అంకయ్య, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి సుంకర రమణయ్య, మండల ఉపాధ్యక్షులు పోలుదాసు ముత్యాలు, పసుపులేటి మని, సుంకర అల్లెయ్య, కార్యదర్శిలు తుమ్మగుంట భాస్కర్, ఏంబేటి రమణయ్య, ఎస్సీ మోర్చా అధ్యక్షులు పల్లం వెంకటయ్య, ఎస్టీ మోర్చా అధ్యక్షులు దాసరి శ్రీనివాసులు, మైనార్టీ మోర్చా అధ్యక్షులు రఫీ, తిరుపతి వెంకటేశ్వర్లు, యువ మోర్చా ప్రధాన కార్యదర్శి భాను వర్ధన్ రెడ్డి, ఓబీసీ మోర్చా అధ్యక్షులు మొగల్లూరు జగదీష్, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి చల్లా శేఖర్, మల్లి శ్రీనివాసులు, మల్లీ వెంకట్రాజా,మాకాని రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం..

### ఒకే ఇంటి ముందు మురుగు, వ్యర్థాల నిల్వ,



**స్వర్ణసాగరం - తొట్టంబేడు**

తొట్టంబేడు మండలం పూడి గ్రామంలో పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం వెలుగులోకి వచ్చింది. గ్రామ వీధిలో నిలిచిపోయిన మురుగునీరు, చెత్తాచెదారాన్ని శుభ్రం చేసి సరైన విధంగా పారవేయకుండా, ఏకంగా ఒక ఇంటి ప్రధాన ద్వారం ముందే నిలిపివేసిన ఘటన చోటుచేసుకుంది. దీంతో ఆ ఇంట్లో నివసిస్తున్న కుటుంబం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది. చిన్న పిల్లలతో ఇంట్లోకి రావాలన్నా, బయటకు వెళ్లాలన్నా మురుగు నీటిని దాటాల్సిన దుస్థితి నెలకొందని బాధిత కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీధి మొత్తం మురుగు నీటితో నిండిపోయి బురదమయంగా మారింది. ఇంటి ముందే మురుగు నీరు నిలిచిపోవడంతో దోమలు, ఈగలు, కీటకాలు విపరీతంగా పెరిగి దుర్గంధం వెదజల్లుతోంది. దీంతో డెంగ్యూ, మలేరియా వంటి అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నిసార్లు పంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని బాధితులు చెబుతున్నారు. తక్షణమే స్పందించి మురుగు నీటిని తొలగించి, శాశ్వత పరిష్కారం చూపాలని వారు కోరుతున్నారు.

## ఎస్వీఏ డిగ్రీ కళాశాలలో ప్రవేశాలు

**స్వర్ణసాగరం- శ్రీకాళహస్తి,**

శ్రీకాళహస్తిలోని ఎస్వీఏ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి డిగ్రీ మొదటి సంవత్సరం ప్రవేశాలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.బి. వాణిశ్రీ తెలిపారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ, ఆగస్టు 5 నుంచి 11వ తేదీ వరకు విద్యార్థులు ఆన్‌లైన్‌లో ప్రవేశాల కోసం నమోదు చేసుకోవచ్చన్నారు. సర్టిఫికెట్లతో కళాశాలకు వచ్చిన వారికి రిజిస్ట్రేషన్ ప్రక్రియలో పూర్తి సహాయం అందజేస్తామని తెలిపారు. కళాశాలలో బీఎస్సీ విభాగంలో మ్యాథమెటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ, కంప్యూటర్ సైన్స్, స్టాటిస్టిక్స్, బీకాంలో జనరల్, కంప్యూటర్ అప్లికేషన్స్, బీఏలో ఎకనామిక్స్ తదితర కోర్సులు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. ప్రవేశాలకు సంబంధించిన పూర్తి వివరాల కోసం https://cap.apcfss.in వెబ్‌సైట్‌ను సందర్శించాలని, అలాగే 7881473129, 9391111307, 9440744496, 94417 75347 నంబర్లలో సంప్రదించాలని ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.బి. వాణిశ్రీ ఒక ప్రకటనలో తెలిపారు.

మా కలం - సామాన్యుడి బలం
RNI No : APTEL/2020/15905
స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రతి ఇంటికీ సంక్షేమమే కూటమి ధ్యేయం

### జిల్లా మైనార్టీ అధ్యక్షుడు, యూనిట్ ఇన్‌చార్జి జలీల్ అహ్మద్ ఇంటింటా ప్రచారం





**స్వర్ణసాగరం, కోట, ఆగస్టు 4:**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "ఏళ్ల నమ్మకం - అభివృద్ధి, సంక్షేమం" కార్యక్రమంలో భాగంగా కోట పట్టణంలోని శ్యామసుందరపురం ప్రాంతంలో మంగళవారం ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. జిల్లా మైనార్టీ అధ్యక్షుడు, యూనిట్ ఇన్‌చార్జి జలీల్ అహ్మద్ ఆధ్వర్యంలో కూటమి నాయకులు ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అదే సమయంలో స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలు, అభివృద్ధికి సంబంధించిన అవసరాలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రజలు కూటమి నాయకులకు ఆత్మీయ స్వాగతం పలికారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, గ్రామాలు-పట్టణాల్లో మౌలిక సదుపాయాల మెరుగుదల, పారదర్శక పాలన, ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం చూపుతున్న చొరవ అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జలీల్ అహ్మద్ మాట్లాడుతూ, ప్రజల విశ్వాసమే కూటమి ప్రభుత్వానికి అతిపెద్ద బలమని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రతి వర్గానికి సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని తెలిపారు. ప్రజల వద్దకు నేరుగా వెళ్లి వారి అభిప్రాయాలు, సమస్యలు తెలుసుకోవడం ద్వారా ప్రభుత్వానికి మరింత చేరువయ్యే అవకాశముందని పేర్కొన్నారు. ప్రజల సూచనల మేరకు అవసరమైన అభివృద్ధి పనులను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కోట మండల ప్రధాన కార్యదర్శి తిరుమలశెట్టి కోటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యుడు శంషుద్దీన్, సోషల్ మీడియా అధ్యక్షుడు మధుబాబు, మహిళా నాయకురాలు సుహాసిని, ఉపాధ్యక్షుడు నీలేష్, నాయకులు తల్లం శ్రీనివాసులు, రవి వర్మ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతం కావడంతో స్థానికులు కూటమి నాయకత్వానికి అభినందనలు తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారం చట్టబద్ధంగా ఉండాలి

### ఎంపిపి అనసూయమ్మ అధ్యక్షతన సాధారణ సర్వ సభ్యసమావేశం










**స్వర్ణసాగరం, వాకాడు**

వాకాడు మండల ప్రజా పరిషత్ కార్యాలయ ప్రాంగణంలోని స్త్రీ శక్తి భవనంలో ఎంపీపీ కొడవలూరు అనసూయమ్మ అధ్యక్షతన ఇంచార్జ్ ఎంపీడీవో శ్రీనివాసులు ఆధ్వర్యంలో సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముందుగా విద్య, వైద్యం, వ్యవసాయం, త్రాగునీరు, సంక్షేమం తదితర అంశాలపై చర్చించారు ఈ సందర్భంగా ఎంపీపీ సలహాదారుడు కొడవలూరు భక్తవత్సల రెడ్డి మాట్లాడుతూ 73వ రాజ్యాంగ సవరణ ప్రకారం సాధారణ సర్వసభ్య సమావేశం అనేది ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించడం తప్పనిసరి ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని ప్రజా సమస్యలకు పరిష్కరం చూపాల్సిన బాధ్యత ఉందన్నారు."ఇది చివరి సమావేశం" అనే ప్రచారం జరుగుతుందని అది సరికాదని, సెప్టెంబర్ నెలాకర వరకు మండల పరిషత్‌కు గడువు ఉందని 2021--2026 మధ్య ఎన్నికైన 19 మంది సర్పంచులు, 11 మంది ఎంపీటీసీలు, జెడ్పీటీసీ సభ్యులు సమిష్టిగా పనిచేసి గ్రామాల అభివృద్ధికి కృషి చేశారని. గ్రామస్థాయి పరిపాలనలో ప్రజా ప్రతినిధులు, అధికారులు కలిసి పనిచేయాలని సూచించారు. పంచాయతీలకు తగిన నిధులు లేకపోవడంతో సర్పంచులు ప్రజల సమస్యల పరిష్కారంలో ఎదుర్కొన్న సందర్భాలు ఉన్నాయని ప్రభుత్వం స్థానిక సంస్థలకు మరింత ఆర్థిక బలం కల్పించాలని కోరారు.

**జడ్పిటిసి రౌతు రామకృష్ణ**

మాట్లాడుతూ రాజ్యాంగ బద్ధంగా లభించిన పదవిని హోదాగా కాకుండా బాధ్యతగా భావించి ఐదేళ్లపాటు ప్రజాసేవకు అంకితమయ్యానని రామకృష్ణ అన్నారు. మండలంలోని ప్రతి సమస్యను అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీల సహకారంతో పరిష్కరించేందుకు కృషి చేశామని జల జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ తాగునీరు అందించడం, కరోనా వంటి పరిస్థితుల్లో ప్రజల ప్రాణాలను కాపాడేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. అధికారులు నిబంధనల ప్రకారమే పనిచేయాలని, ప్రజా ప్రతినిధుల ఒత్తిళ్లకు లొంగకుండా నిజాయితీతో విధులు నిర్వర్తించాలని కోరారు.

**తహసీల్దార్ సయ్యద్ ఇగ్బాల్**

మాట్లాడుతూ మండలంలో 11,500కు పైగా స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశామని విద్యార్థులకు 6,500కుపైగా కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేశామని ఎస్సీ,ఎస్టీ ప్రజలకు ప్రత్యేక ఆధార్ శిబిరాలు నిర్వహించి 300కుపైగా ఆధార్ సంబంధిత ధ్రువీకరణ పత్రాలు అందించామని పేర్కొన్నారు. తొమ్మిది గ్రామాల్లో రీసర్వే వేగంగా కొనసాగుతోందని, అది పూర్తయ్యాక ప్రభుత్వ నిబంధనల ప్రకారం పట్టాదార్ పాస్‌బుక్‌ల పంపిణీ చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎం పి పి కారికటి నిర్మల,విద్యాశాఖ అధికారి నాయుమ్ అలీ, ఆయా శాఖల అధికారులు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శక్తి మారియమ్మ జాతరలో ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌కు ఘన స్వాగతం



**చిత్తూరు.స్వర్ణసాగరం. ఆగస్టు 4**

చిత్తూరు నగరపాలక సంస్థ పరిధిలోని 5వ వార్డు రఘురాం నగర్ కాలనీలో నిర్వహించిన శ్రీ శక్తి మారియమ్మ ఆడి జాతర ఉత్సవాలు మంగళవారం భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ ముఖ్యఅతిథిగా పాల్గొని జాతర ఉత్సవాల్లో భాగంగా నడివీధిలో పరిష్టించిన అమ్మవారిని ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ స్థానిక నాయకులతో కలిసి గజమాలతో ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి గజమాల సమర్పించి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా వాణిజ్య విభాగ అధ్యక్షులు ఎం.గోపాల్ మాట్లాడుతూ,ఎన్నికలకు ముందు శ్రీ శక్తి మారియమ్మ అమ్మవారిని మొక్కుకున్నానని,చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ విజయం సాధించిన అనంతరం ప్రతి సంవత్సరం అమ్మవారికి గజమాల సమర్పిస్తానని చేసిన మొక్కును ఈ సందర్భంగా తీర్చుకున్నట్లు గోపాల్ తెలిపారు పూజల అనంతరం జాతర కమిటీ నిర్వాహకులు, స్థానిక నాయకులు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌తో పాటు ఇతర ముఖ్య నాయకులను శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీకే లావణ్య, ఈశ్వరరావు,నళిని,మాజీ డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి,జాతర కమిటీ సభ్యులు,స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



## జ్ఞానమ్మకండ్రిగ లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



**స్వర్ణసాగరం- తొట్టంబేడు**

తొట్టంబేడు మండలంలోని బసవయ్యపాలెం పంచాయతీ జ్ఞానమ్మకండ్రిగ గ్రామానికి చెందిన ఇద్దరు లబ్ధిదారులకు మంగళవారం సీఎం సహాయనిధి చెక్కులను టీడీపీ నాయకులు అందజేశారు. అనారోగ్యంతో చికిత్స పొందిన చెంబేటి గణేష్ బాబుకు రూ.36,192, తిరుపాలయ్యకు రూ.55,786 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు రావిళ్ల మునిరాజా నాయుడు, గాలి చలపతినాయుడు, బూత్ ఇంచార్జ్ రామ్మూర్తి పాల్గొన్నారు.

## మత్తుతో జీవితాలు నాశనం

### ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

**చిత్తూరు.స్వర్ణసాగరం. ఆగస్టు 4**

మత్తు పదార్థాల వినియోగంతో జీవితాలు నాశనం అవుతాయని, సమాజానికి మంచిది కాదని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో రాజయోగిని దాది ప్రకాశమణి గారి పావన స్మృతి పురస్కరించుకొని చిత్తూరు సాంబయ్య కండిగలోని ఓం శాంతి యోగ భవన్ లో జరిగిన "నశా ముక్త భారత్ అభియాన్, మిషన్ స్పందన్" కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి యువత, ప్రజలు శాంతియుత జీవనం పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు. యోగ, ధ్యానం వంటి అలవాట్లను జీవనంలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా ఈ ధ్యానం చేశారు. పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు సీకే లావణ్య, చిట్టిబాబు, గోపాలకృష్ణ, జి సురేష్, కిరణ్ కుమార్, బ్రహ్మకుమారిస్ వసుధ, వీణ ప్రతినిధులు పాల్గొన్నారు.